నర్సంపేటకు మెడికల్ కాలేజీ చరిత్రాత్మకం

కేసీఆర్, హరీశ్‌రావు చొరవ మరువలేనిది ■ మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 7: బీఆర్ఎస్ సర్కారు హయాంలో నర్సంపేటకు మెడికల్ కాలేజీ మంజూరు కావడం చరిత్రాత్మకమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్సంపేటలో మెడికల్ కళాశాలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంపై పెద్ది హర్షం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ సర్కారు రాష్ట్రంలో ఎనిమిది మెడికల్ కళాశాలలు మంజూరు చేయగా, అందులో ఐదు కళాశాలలు ఆమోదం పొందడం శుభపరిణామమన్నారు. నర్సంపేటలో ఇప్పటికే గత ప్రభుత్వం జిల్లా ఆస్పత్రిని నిర్మించడం వల్లే మెడికల్ కాలేజీకి అనుమతులు వచ్చాయన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక చొరవ మరువలేనిదన్నారు. గత ప్రభుత్వం మెడికల్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కోసం రూ. 183 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. వెంటనే వాటికి టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. గత ప్రభుత్వం 100 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతి ఇవ్వగా, నేటి ప్రభుత్వం 50 సీట్లకు కుదించడం సరికాదన్నారు. దీనివల్ల భవిష్యత్‌లో పీజీ తరగతుల నిర్వహణ సమస్యగా మారే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈ విషయాలను పరిశీలించి, వెంటనే 100 సీట్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాజీపేట మీదుగా నేటి నుంచి ప్రత్యేక రైళ్లు

కాజీపేట, ఫిబ్రవరి 7 : ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కాజీపేట మీదుగా గురువారం నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సుబేదార్‌గంజ్-సికింద్రాబాద్- సుబేదార్‌గంజ్ రైల్వే స్టేషన్ల మధ్య ఈ నెల 8 నుంచి మార్చి 30 వరకు 04121/04122 నంబర్లతో కాజీపేట మీదుగా 16 ట్రిప్పులు నడుపుతున్నట్లు చెప్పారు. ఈ రైలు(04121) సుబేదార్‌గంజ్ రైల్వే స్టేషన్‌లో ప్రతి గురువారం మధ్యాహ్నం 3:50 గంటలకు బయలుదేరి శుక్రవారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. సికింద్రాబాద్‌లో 04122 నంబర్‌తో ప్రతి శనివారం తెల్లవారుజామున 04:30 గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 10:00 గంటలకు సుబేదార్‌గంజ్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందని చెప్పారు. ఈ రైళ్లు ఫతేపూర్, కాన్పూర్ సెంట్రల్, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్లార్షా, సిర్‌పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల, పెద్దపల్లి, కాజీపేట రైల్వే స్టేషన్లలో ఆగుతుందన్నారు. రైళ్లలో ఏసీ టు టైర్, ఏసీ త్రీ టైర్, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలుంటాయని తెలిపారు.

పన్నుల మేళాకు విశేష స్పందన

వరంగల్, ఫిబ్రవరి 7 : బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రతి బుధవారం పన్నుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మేళాకు విశేష స్పందన వస్తున్నది. రెండో వారం కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేళాలో ఇంటి, నల్లా పన్నులు, ఇంటి నంబర్ల కేటాయింపు, పేరు మార్పిడి, ఖాళీ స్థలాలకు పన్ను మదింపు తదితర సమస్యలపై 25 మంది దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ మాట్లాడుతూ మేళాలో ఇచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. సూపరింటెండెంట్లు అనిల్, హబీబ్ పాల్గొన్నారు.

9న కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్, చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు

- హాజరు కానున్న ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 7 : ఈ నెల 9న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలకు కవి, గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఇతర నాయకులు దిశానిర్దేశం చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులు, విస్మరించిన పథకాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్‌గౌడ్, కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు చెన్నం మధు, సంకు నర్సింగ్, మైనారిటీ సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నయీముద్దీన్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : నన్నపునేని

కోటలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నన్నపునేని నరేందర్

పోచమ్మమైదాన్/ఖిలావరంగల్, ఫిబ్రవరి 7: 'బీఆర్ఎస్ కోసం మీరు పడ్డ కష్టానికి చేతులు జోడించి నమస్కరిస్తున్నా.. నా చివరి శ్వాస ఉన్నంత వరకూ మీకు అండగా ఉంటా' అని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 22వ డివిజన్ పోచమ్మమైదాన్‌లోని కెమిస్ట్ భవనంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్ముకున్న కార్యకర్తలే తనకు బలమని, వారికి చిన్న హాని జరిగినా ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తూర్పు నియోజకవర్గ కార్యకర్తలందరినీ గుండెల్లో పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనన్నారు. సమావేశంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ఇన్‌చార్జి మావరపు విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, ఖిలా వరంగల్ 38వ డివిజన్‌లో కార్పొరేటర్ బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ రుణపడి ఉంటానన్నారు.

నేడు వాహనాల వేలం

పరకాల, ఫిబ్రవరి 7 : పరకాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వేలం వేయనున్నట్లు గురువారం ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 11 గంటలకు డీపీఈవో ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు హాజరు కావాలని చెప్పారు.

ఈవీఎంలపై అవగాహన ఉండాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 7 : ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల(ఈవీఎంల)పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఈవీఎంల ప్రదర్శన కేంద్రం ప్రారంభించారు. ఈవీఎంల పనితీరు గురించి, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ పనితీరు గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్వో వైవీ గణేశ్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, సామాజిక వేత్త శ్రీనివాస్ రావు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, సురేశ్‌కుమార్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

వరంగల్ సీపీ పరిధిలో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సుబేదారి, ఫిబ్రవరి 7: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 28 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ బుధవారం కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. పీఆర్ వరంగల్‌లో పని చేస్తున్న పి.మల్లయ్య మిల్స్‌కాలనీ, ఇక్కడ పని చేస్తున్న జె.సురేశ్ మల్టీజోన్‌కు, హసన్‌పర్తిలో పని చేస్తున్న టి.గోపి మట్టెవాడ, ఇక్కడ పని చేస్తున్న వెంకటేశ్వర్లు సీఎస్‌బీ వరంగల్, హనుమకొండలో పని చేస్తున్న కె.కరుణాకర్ టాస్క్‌ఫోర్స్‌కు, ఇక్కడకు మహబూబాబాద్‌లో పని చేస్తున్న వై.సతీశ్, వరంగల్ సీసీఆర్‌బీలో ఉన్న ఎన్.చంద్రమోహన్ నెక్కొండకు, ఇక్కడ పనిచేస్తున్న బి.హతీరాం మల్టీజోన్‌కు బదిలీ అయ్యారు. మహబుబాబాద్‌లో పని చేస్తున్న ఈ శ్రీనివాస్ నర్సంపేట రూరల్‌కు, ఇక్కడ పని చేస్తున్న పి.కిషన్ ఎనుమాముల, ఇక్కడ పని చేస్తున్న ఏ మహేందర్ వరంగల్ సీఎస్‌బీ, మల్టీజోన్‌లో ఉన్న డి.రామ్మూర్తి నర్సంపేట టౌన్, ఇక్కడ పని చేస్తున్న ఎస్.రవికుమార్ ఐజీకి అటాచ్డ్ అయ్యారు. వరంగల్ వీఆర్‌లో ఉన్న జె.సురేశ్ హసన్‌పర్తి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న జి.సూర్యప్రకాశ్ వర్ధన్నపేట, ఇక్కడ పని చేస్తున్న ఎస్.శ్రీనివాస్ మల్టీజోన్ 1కు అటాచ్డ్ అయ్యారు. నిజామాబాద్‌లో పని చేస్తున్న డి.ప్రతాప్ మడికొండకు, జి.వేణు వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు, మల్టీజోన్-1 పోస్టింగ్ వెయిటింగ్‌లో ఉన్న ఎం.రవికుమార్ మామునూరు, వి.క్రాంతికుమార్ సీఎస్‌బీకి, రామగుండంలో పని చేస్తున్న ముస్క రాజు స్టేషన్‌ఘన్‌పూర్‌నకు, ఇక్కడ పని చేస్తున్న ఎస్.రాజు మల్టీజోన్-1 అటాచ్డ్ అయ్యారు. పాలకుర్తిలో పని చేస్తున్న డి.విశ్వేశ్వర్ ధర్మసాగర్‌కు, ఇక్కడ పని చేస్తున్న కె.శ్రీధర్‌రావు వరంగల్ మహిళా అర్బన్ పీఎస్‌కు బదిలీ అయ్యారు. మల్టీజోన్‌లో ఉన్న ఎల్.రఘు జనగామకు బదిలీ, ఇక్కడ పని చేస్తున్న ఈ శ్రీనివాస్ రఘునాథపల్లికి, ఇక్కడి నుంచచి ఏ శ్రీనివాస్‌రెడ్డి ఐటీసెల్ వరంగల్‌కు, వరంగల్ ఐటీసెల్ నుంచి ఆర్.సంతోష్ ఆత్మకూరుకు, అక్కడి నుంచి డి.రవిరాజ్ వీఆర్ వరంగల్‌కు బదిలీ అయ్యారు. కేయూసీలో పని చేస్తున్న అబ్బయ్య పరకాలకు, ఇక్కడ నుంచి రాజరత్నం మల్టీజోన్‌కు, వరంగల్ టాస్క్‌ఫోర్స్‌లో పని చేస్తున్న జి.బాబులాల్ గీసుగొండకు, ఇక్కడి నుంచి కె.రామకృష్ణ మల్టీజోన్‌కు, సీఎస్‌బీ వరంగల్‌లో ఉన్న కె.శ్రీధర్ వరంగల్ ట్రాఫిక్‌కు, ఇక్కడి నుంచి పి.వెంకన్న మల్టీజోన్‌కు, సిద్దిపేట నుంచి వి.చేరాలు వీఆర్ వరంగల్‌కు, మల్టీజోన్ నుంచి జి.మహేందర్‌రెడ్డి వీఆర్ వరంగల్‌కు బదిలీ అయ్యారు. వరంగల్ సీపీలో పని చేసి బదిలీ అయిన 13 మంది ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, ఎస్.శ్రీనివాస్, బి.హతిరాం, సార్ల రవికుమార్, సార్ల రాజు, టి.సురేశ్, కంప రవీందర్, ఏ శ్రీనివాస్, కె.రామకృష్ణ, కె.సూర్య ప్రసాద్, జె.వెంకటేశ్వర్లు, సట్ల రాజు, పి.రవీందర్ మల్టీజోన్-1కు బదిలీ అయ్యారు.

ఆస్తి పన్ను చెల్లించని ఫంక్షన్ హాల్ సీజ్

వరంగల్, ఫిబ్రవరి 7 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధి మడికొండలో ఆస్తి పన్ను చెల్లించని బాలాజీ ఫంక్షన్ హాల్‌ను బుధవారం సీజ్ చేసినట్లు అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్ తెలిపారు. కొన్నేళ్లుగాన్ని ఫంక్షన్ హాల్ యాజమాన్యం ఆస్తి పన్ను చెల్లించడం లేదని చెప్పారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 7 : ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ముల్కనూరులో బీఆర్ఎస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు సత్తా చాటాలన్నారు. జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ అనిత, జడ్పీటీసీ రవి, మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీగిన అవిశ్వాసం

ఆరుగురు కౌన్సిలర్లు మాత్రమే హాజరు

వర్ధన్నపేట, ఫిబ్రవరి 7: వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డిపై పలువురు సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు గత నెలలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై పలు ఆరోపణలు చేస్తూ ఆర్డీవో వాసుచంద్రకు అవిశ్వాసం పెడుతున్నట్లు నోటీసులు అందజేశారు. ఇందులో భాగంగానే ఆర్డీవో బుధవారం అవిశ్వాస తీర్మానంపై మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సభ్యులు హాజరు కావాలని నోటీసులు అందజేశారు. చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌కు ప్రతికూలం, అనుకూలంగా ఓటింగ్ జరిపేందుకు మొత్తం 12 మంది సభ్యుల్లో కనీసం 8 మంది హాజరు కావాల్సి ఉంది. కానీ, ఉదయం ఆరుగురు సభ్యులు మాత్రమే హాజరు కావడంతో కోరం లేక ఆర్డీవో సమావేశాన్ని మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. మధ్యాహ్నం సమావేశానికి సభ్యులెవరూ హాజరు కాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. ఇకముందు కూడా చైర్‌పర్సన్‌గా ఆంగోత్ అరుణ, వైస్‌చైర్మన్‌గా ఎలేందర్‌రెడ్డి కొనసాగుతారని అధికారులు స్పష్టం చేశారు. అవిశ్వాసం వీగిపోవడంతో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ వర్గీయులు సంబురాలు జరుపుకొన్నారు. సమావేశంలో తహసీల్దార్ విజయ్‌సాగర్, మున్సిపల్ కమిషనర్ జోనా పాల్గొన్నారు.

పాడె మోసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

పాడె మోస్తున్న కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలో పెరుమాండ్ల కోమల మృతి చెందగా, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం అంత్యక్రియలకు హాజరై పాడె మోశారు. కమలాపూర్ మాజీ జడ్పీటీసీ బాలసాని ప్రేమలీల-కుమారస్వామి దంపతుల కూతురు అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతురాలి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

మిర్చి బస్తాలు @ 33,447

కాశీబుగ్గ, ఫిబ్రవరి 7: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం రికార్డు స్థాయిలో మిర్చి బస్తాలు వచ్చాయి. రూ. 33,447 బస్తాలు వచ్చాయని, ఈ సీజన్‌లో ఇవే అధికమని అధికారులు తెలిపారు. కాగా, తేజ రకం అత్యధికంగా క్వింటాల్‌కు రూ. 21,700, వండర్‌హాట్ రూ. 22 వేలు, యూఎస్ 341 రూ. 20,500, దీపిక రకం రూ. 23 వేలు, దేశిరకం మిర్చి రూ. 35 వేలు, తాలు రకం రూ. 8,700 ధర పలికినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి.

స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల గడువు పెంపు

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 7: పోస్టు మెట్రిక్ కోర్సులు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తుల నమోదుకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పీ భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-పాస్ వెబ్‌సైట్‌లో వచ్చే నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

భీమదేవరపల్లి/కమలాపూర్/హసన్‌పర్తి, ఫిబ్రవరి 7: ముల్కనూరు సమీపంలో పీడీఎస్ బియ్యం తరలిస్తున్న లారీని పోలీసులు, విజిలెన్స్ అధికారులు మంగళవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. 278 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. లారీ డ్రైవర్, క్లీనర్‌ను విచారించారు. సుంచు నాగరాజు, మాడిశెట్టి భాస్కర్, తుకారం మాధవి, కోటెల రాజ్‌కుమార్ హనుమకొండ, వరంగల్ జిల్లాల నుంచి బియ్యం సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. అలాగే, కమలాపూర్ మండలం గూడూరు క్రాస్‌రోడ్డు వద్ద 98 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు సీఐ సంజీవ్ తెలిపారు. బుధవారం రాత్రి ఎర్రగట్టుగుట్ట వద్ద 290 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు హసన్‌పర్తి సీఐ తుమ్మ గోపి తెలిపారు.

అభివృద్ధిని అడ్డుకోవద్దు

- పనులకు ఆటంకం కలిగించొద్దు
- నగరాభివృద్ధికి అన్ని పార్టీలను సంప్రదిస్తాం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 7 : నాలాలను కబ్జాలు చేసిన వారు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించొద్దని, అడ్డుకునే ప్రయత్నం మానుకుని సహకరించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు. బుధవారం హనుమకొండ నయీంనగర్ నాలా, బ్రిడ్జి పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్, మేయర్ గుండు సుధారాణితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి పనుల మ్యాప్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలాలు ఆక్రమణకు గురికావడంతో వర్షాకాలంలో వరద బీభత్సంతో రెండు పర్యాయాలు హనుమకొండ నగరం మునిగిపోయి ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తెసుకెళ్లి నాలా అభివృద్ధికి నిధులు తీసుకువచ్చామన్నారు. నగరాభివృద్ధికి అన్ని పార్టీలను సంప్రదించి కొత్త ఆలోచనలతో ముందుకెళ్తామని చెప్పారు. రూ. 70.58 లక్షలతో నయీంనగర్ నాలా, రూ.15 కోట్లతో నయీంనగర్ బ్రిడ్జి అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. మేయర్ మాట్లాడుతూ.. నాలాలు ఆక్రమణకు గురికాకుండా బల్దియా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు చెన్నం మధు, శ్రీమన్నారాయణ, వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజు, జక్కుల రవీందర్‌యాదవ్, రజాలీ, ఓబీసీ సెల్ అధ్యక్షుడు బొమ్మతి విక్రమ్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీ రవీందర్, నలుబోలు సతీశ్, లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

WANTED HOSPITAL STAFF

★ GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

పోయినది

నామ్‌దేవ్ మానిక, వయస్సు: 32, C/o. నామ్‌దేవ్ గణేష్, ఇం.నెం. 1-5-29, జమాకుంట, కాజీపేట్, హనుమకొండ జిల్లా, తెలంగాణ స్టేట్. నాయిక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. W1546912, తేది: 25-01-2024 రోజున కాజీపేట నుండి ఫాతిమా నగర్ వెళ్లే దారిలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపిన అడ్రసుకు తెలుపగలరు లేదా ఈ ఫోన్ నంబర్ 7386925757 కు తెలుపగలరు.

CHANGE OF NAME

I, KRUPAMMA KORLAPATI (Old Name), Residing at H.No.2-6-80, Shanthi Nagar, Circuit House Road, Nakkalagutta, Hanamkonda(M), Hanumakonda District-506001, Telangana State, have changed my name as **KORLAPATI BENJAMIN KRUPAMMA** (New Name) for all future purpose

CHANGE OF NAME

★ I, **G. VENKATA RAJA REDDY** (Old Name), **S/o. GANTA MOHAN REDDY**, R/o. H.No. 1-1-956, Siddartha Nagar, Kazipet, Hanamkonda Dist., T.S., Here by declare that I have Changed My Name to **GANTA VENKAT RAJI REDDY** (New Name)
NTW-0348

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించింది నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వాక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: 19 ఫిబ్రవరి, 2024న మ. 12.30గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	వరంగల్	XXXXXXXXXXX5990	బొల్లం విజయ్ కుమార్	76241	16-జనవరి-24	20.2	19.8
2	హన్మకొండ	XXXXXXXXXXX9501	సాంపెల్లి సంపత్ రావు	147838	16-జనవరి-24	54.4	40.9

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును.
సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,